# సర్వశిక్ష అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – I

**7 వ తరగతి** **సాంఘికశాస్త్రం** **సమయం : 2.30**

**విద్యార్థి పేరు :** **సెక్షన్ :** **రోల్ నెం. :**

**మార్కులు : 100 మార్కులు**

| విద్యా ప్రమాణాలు | విషయావగాహన | పాఠ్యాంశాన్నిచదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-23 | 24 | 25,26 | 27 | 28,29 | 30 | 30 |
| కేటాయించిన మార్కులు | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడ్ | | | | | | | |

---

**I. విషయావగాహన** **40 మార్కులు**

**ఎ) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** **2x10=20 మార్కులు**

1. జలచక్రం ప్రధాన దశలను వివరించండి.
2. ప్రజలకు పటాలు (మ్యాపులు) ఎవిధంగా ఉపయోగపడతాయి?
3. రాష్ట్రకూటులు ఎలా శక్తివంతులైనారు?
4. తెలుగు సాహిత్యానికి విజయనగర రాజులు చేసిన సేవ ఎట్టిది?

**బి) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** **2x5=10 మార్కులు**

5. ప్రపంచంలోని సముద్రమట్టాలన్నీ ఎందుకు సమానంగా ఉంటాయి?
6. తూర్పు ఐరోపాలో కంటే పశ్చిమ ఐరోపాలో చలికాలం ఎందుకు తక్కువ తీవ్రత ఉంటుంది?
7. చోళ సామ్రాజ్యంలో "సభ" అనే కమిటీకి సభ్యులుగా ఎంపిక కావడానికి గల అర్హతలు ఏమిటి?
8. కాకతీయ రాజులు సామంతులు వ్యవసాయాభివృద్ధి కోసం చెరువులు త్రవ్వించారు. ఇప్పుడు అవి ఎలా ఉపయోగపడుతున్నాయి?

**సి) క్రింది అన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి** **5x1=5 మార్కులు**

9. కాంటూర్ రేఖలు అనగానేమి?
10. జలస్తరాలు అనగానేమి?
11. దక్షిణ ఫ్రాన్స్ లోని ముఖ్యమైన పంటలను తెలపండి ?
12. శ్రీమదాంధ్ర మహాభారతాన్ని రాసిన కవులు ఎవరు?
13. విజయనగర సామ్రాజ్యాన్ని ఎవరు స్థాపించారు?

**డి) సరైన జవాబును గుర్తించండి** **5x½ =2 ½ మార్కులు**

14. భూమిపై ఎత్తును వేటి ఆధారంగా కొలుస్తారు ( )
    ఎ) భూఉపరితలం బి) సముద్రమట్టం సి) సముద్ర తీరం డి) కాంటూరు రేఖలు
15. సున్నపురాయి వంటి రాతిపొరలు ఉన్న జిల్లా ( )
    ఎ) కడప బి) ఖమ్మం సి) చిత్తూరు డి) నెల్లూరు
16. యూరప్ కు పశ్చిమం వైపున ఉన్న సముద్రం ఏది? ( )
    ఎ) పసిఫిక్ బి) ఆర్కిటిక్ సి) హిందూ డి) అట్లాంటిక్
17. చోళుల పరిపాలనా కాలంలో గ్రామాల సముదాయాన్ని ఏమని పిలుస్తారు? ( )
    ఎ) నాడులు బి) వలనాడులు సి) ఇక్తా డి) సభలు
18. కాకతీయ వంశం ఏ సంవత్సరంలో పతనమైంది? ( )
    ఎ) 1320 బి) 1330 సి) 1323 డి) 1343

ఇ) ఖాళీలను పూరించండి 5x½ =2 ½ మార్కులు

19. వర్షపాతాన్ని కొలిచే సాధనము ______________________________
20. నీరు ఆవిరిగా మారడాన్ని ______________________________ అంటారు.
21. పారిశ్రామిక విప్లవం మొదటిసారిగా ____________________ ఖండంలో జరిగింది.
22. రాష్ట్రకూటుల సామ్రాజ్యాన్ని స్థాపించిన మూలపురుషుడు ____________________ .
23. రక్కసి తంగడి యుద్ధం జరిగిన సంవత్సరం ______________________________ .

**II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం 10 మార్కులు**

**24. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి 1x10=10 మార్కులు**

మనదేశంలో ఇటీవలి కాలంలో వరదలు పెద్ద సమస్యగా తయారైనాయి. దేశంలో కొంత భాగం ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో వరదబారిన పడుతోంది. ఇలాంటి వాటి వల్ల ప్రజలకు, పంటలకు, జీవకోటికి హాని కలుగుతోంది. వరద నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలుసుకొని మనవంతు సహాయ చర్యలు అందించాలి.

ప్రశ్న: వరదల నివారణలో వృక్షసంపద అడవులు ఎలా సహకరిస్తాయో వివరించండి.

**III. సమాచార నైపుణ్యాలు 15 మార్కులు**

**25. ఫ్రాన్స్ లోని పంటలకు సంబంధించిన పట్టికను జాగ్రత్తగా పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**5x2=10 మార్కులు**

| వ. సం. | కాలాలు | పంటలు | పంటల ప్రాముఖ్యత |
|---|---|---|---|
| 1 | చలికాలం | - | తీవ్రమైన చలి, మంచు కారణంగా ఈ కాలంలో పంటలు పండవు. భూములు బీడుగా ఉంటాయి. |
| 2 | వసంత కాలం | గోధుమ, రే, బార్లీ | ఫ్రాన్స్ లో ప్రధాన పంట గోధుమ. ఈ పంటను ఫ్రాన్సు, ఇటలీ, పోలండ్, రష్యా, జర్మనీ మరియు స్పెయిన్ లలో పండిస్తారు. |
| 3 | వేసవి కాలం | ద్రాక్ష | ఇక్కడ పండే పంటలలో కూడా ద్రాక్ష ముఖ్యమైనది. ఇది తూర్పు, దక్షిణ ఫ్రాన్సులో పండును. ద్రాక్షరసంతో ద్రాక్ష సారా తయారు చేస్తారు. |
| 4 | శరత్కాలం | పండ్లు | ద్రాక్ష, ఇతర పండ్ల జాతుల నుండి తీసిన సారా, జామ్, పండ్ల రసాలు తయారు చేసి వివిధ పద్ధతులలో నిల్వ చేస్తారు. |

**క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఫ్రాన్సులో కాలాలెన్ని? అవి ఏవి?
2. ఏ కాలంలో ద్రాక్ష బాగా పండుతుంది?
3. వసంత కాలంలో పండే ముఖ్యమైన పంటలేవి?
4. ఏ కాలంలో ఫ్రాన్సులో పంటలు పండవు?
5. గోధుమ పండించే ముఖ్యమైన దేశాలేవి?

**26. పై పేరాను చదివి క్రింది పట్టికను పూరింపుము.**

రెండవ ప్రోలరాజ (క్రీ శ. 1116 – 1157) కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించెను. అతని తరువాత రుద్ర దేవుడు (క్రీ శ. 1158 – 1195) మధ్య కాలంలో పరిపాలించి రాజధానిని హనుమ కొండనుండి ఓరుగల్లుకు మార్చాడు. తరువాత గణపతి దేవుడు (క్రీ శ. 1199 – 1262) వరకు పరిపాలించెను. రుద్రమ దేవి (క్రీ శ. 1262 – 1289) మధ్య కాలంలో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించి 27 సంవత్సరాల పాటు చక్కని పరిపాలన చేసారు. ఆమె ధైర్యవంతురాలైన స్త్రీ. చివరి కాకతీయ చక్రవర్తి ప్రతాప రుద్రుడు (క్రీ శ. 1289 – 1323) వరకు పరిపాలించెను

| వ. సం. | ముఖ్యమైన కాకతీయ పాలకులు | పరిపాలనా కాలం |
|---|---|---|
| 1 | రెండవ ప్రోలరాజ | |
| 2 | | క్రీ శ. 1158-1195 |
| 3 | గణపతి దేవుడు | |
| 4 | | క్రీ శ. 1262-1289 |
| 5 | ప్రతాప రుద్రుడు | |

**IV.సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన - ప్రశ్నించడం** **10 మార్కులు**

**27. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి** **1x10=10 మార్కులు**

**చేపలు పట్టే వారి జీవనం "సముద్రాలతో ముడిపడి ఉంది" . దీనిని నీవు ఎలా సమర్థిస్తావు?**

**(లేదా)**

**వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజలను ఏవిధంగా సంసిద్ధ పరచాలి?**

**V. పటనైపుణ్యాలు** **15 మార్కులు**

28. భారతదేశ పటాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఈ ప్రశ్నలకు జవాబులు వ్రాయండి 5x2=10 మార్కులు




1. తుంగబద్రానది ఏనదికి ఉపనది?
2. ఆంధ్రప్రదేశ్ లోని నదులన్నీ ఏ దిక్కుకు ప్రవహిస్తున్నాయి?
3. ఆంధ్రప్రదేశ్ లోని నదులన్నీ ఏ సముద్రంలో కలుస్తున్నాయి?
4. పెన్నానదికి గల ఉపనదులను వ్రాయుము.

**29. ఇచ్చిన భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి** **5x1=5 మార్కులు**

1. కళింగ 2. హిందూ మహాసముద్రం 3. గోదావరి నది 4. న్యూ ఢిల్లీ 5. తంజావూరు



**VI. ప్రశంస, సున్నితత్వం** **10 మార్కులు**

**30. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి** **1X10=10 మార్కులు**

"స్త్రీలు కూడా పరిపాలనా సంబంధమైన వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగలరు" దీనిని నీవు ఎలా సమర్థిస్తావు?

(లేదా)

మీ ప్రాంతంలో భూగర్భ జలాలను తిరిగి నింపడానికి గల మార్గాలను గూర్చి వ్రాయుము.